# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 19 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శుక్రవారం.12 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు క్యాబినెట్ భేటీ కీలక నిర్ణయాలకు ఛాన్స్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11

సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం ఇవాళ సమావేశం కానుంది. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పారిశ్రామిక రంగం, అమరావతికి నాబార్డు రుణం, పలు అభివృద్ధి పనులపై చర్చించనుంది. గవర్నర్ నివాసంగా కొత్తగా లోక్భవన్ నిర్మాణానికి టెండర్లు, జుడీషియల్ అకాడమీకి పరిపాలన అనుమతులు ఇవ్వనుంది. అలాగే పలు సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

## పోలవరం మండలంలో 5 గ్రామాలకు 7.40 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11

పోలవరం మండలంలోని ఐదు గ్రామాలకు చెందిన రహదారుల సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురువారం స్పందించారు. ఈ ఐదు గ్రామాలు.. గవరవరం, గంగన్నగూడెం, తిమ్మన కుంట, కృష్ణంపాలెం ఏడువాడలపాలెం రహదారుల నిర్మాణం కోసం రూ. 7.40 కోట్ల నిధులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంజూరు చేశారు. దీంతో ఈ గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల ద్వారకా తిరుమల సమీపంలోని ఐ.ఎస్ జగన్నాథపురంలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి రహదారుల నిర్మాణం అంశాన్ని పవన్ దృష్టికి ఆయా గ్రామస్తులు తీసుకు వెళ్లారు.

## ఢిల్లీ తెలంగాణ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో చుక్కెదురు.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11

రేపు పోలీసుల ఎదుట లొంగిపోవాలని ప్రభాకర్‌రావుకు సుప్రీం ఆదేశం. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావును 14 రోజులపాటు విచారణకు అనుమతించాలని కోరిన తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది.

## ఉమర్ ఖలీద్‌కు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ : ఢిల్లీ అల్లర్ల కేసులో అరెస్టయిన జెఎన్‌యు మాజీ విద్యార్థి ఉమర్ ఖలీద్‌కు ఢిల్లీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. సోదరి వివాహం నేపథ్యంలో రెండు వారాల ( ఈ నెల 16 నుంచి ఈ నెల 29 వరకూ) బెయిల్‌ను అదనపు సెషన్స్ జడ్జి సమీర్ బాజ్‌పాయి మంజూరు చేశారు. రూ.20 వేల వ్యక్తిగత పూచీకత్తు, ఇదే మొత్తానికి మరో ఇద్దరు పూచీకత్తులను సమర్పించాలని జడ్జి ఆదేశించారు. అలాగే, ఉమర్ ఖలీద్ తన నివాసంలోనూ లేదా పేర్కొన్న వివాహ వేడుకలు జరిగే ప్రదేశాల్లో ఉండాలని జడ్జి ఆదేశించారు. అదేవిధంగా ఏ సాక్షిని సంప్రదించకూడదని, మొబైల్ ఫోన్ నంబర్‌ను దర్యాప్తు అధికారికి అందచేయాలని కూడా ఉమర్ ఖలీద్‌కు ఇతర షరతులు విధించారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఖలీద్‌కు కోర్టు స్పష్టం చేసింది. గత ఏడాదిలోనూ మరొక వివాహానికి హాజరయ్యేందుకు ఖలీద్‌కు ఏడు రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. 2022లోనూ ఖలీద్‌కు ఇలాంటి ఉపశమనం లభించింది.

## మిమ్మల్ని చూస్తే రతన్ టాటా గుర్తొస్తారు ఆనంద్ మహీంద్రాపై చిరు ప్రశంసలు

### తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో కలిసిన చిరంజీవి, ఆనంద్ మహీంద్రా
### మెగాస్టార్ వినయానికి ముగ్ధుడినయ్యానంటూ మహీంద్రా ట్వీట్
### ఆయన్ను కలవడం ఊహించని సర్‌ప్రైజ్ అని వ్యాఖ్య
### మహీంద్రాను రతన్ టాటాతో పోల్చిన చిరంజీవి

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11

హైదరాబాద్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా, మెగాస్టార్ చిరంజీవి మధ్య జరిగిన స్నేహపూర్వక సంభాషణ, ఆ తర్వాత సోషల్ మీడియాలో వారిద్దరూ ఒకరిపై ఒకరు చేసుకున్న ప్రశంసలు వైరల్‌గా మారాయి. ఈ సమ్మిట్ అనంతరం ఆనంద్ మహీంద్రా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా చిరంజీవితో దిగిన ఫొటోను షేర్ చేశారు. "సీఎం రేవంత్ రెడ్డితో విజన్ 2047 గురించి చర్చించాక, మెగాస్టార్ చిరంజీవిని కలవడం ఊహించని సర్‌ప్రైజ్. ఆయన ఒక లెజెండ్. కానీ, ఆయనలోని వినయం, ప్రతీ విషయంపై చూపిన నిజమైన ఆసక్తి నన్ను మరింతగా ఆకట్టుకున్నాయి. నేర్చుకోవాలనే తపన, వినయంతో వినడమే ఏ రంగంలోనైనా శాశ్వత విజయానికి పునాది" అని మహీంద్రా తన పోస్టులో పేర్కొన్నారు. ఆనంద్ మహీంద్రా ప్రశంసలపై చిరంజీవి కూడా స్పందించారు. "డియర్ ఆనంద్ మహీంద్రా , ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మీ స్వభావం ఎందరికో ఆదర్శనీయం. మీరు చాలాసార్లు నాకు రతన్ టాటాను గుర్తుకు తెస్తారు. ఆయన తన విలువలతో స్ఫూర్తిగా నిలిస్తే, మీరు



సేవా కార్యక్రమాలలో చూపుతున్న నిబద్ధత ఎంతో మందికి ఆదర్శం. మీతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది" అని చిరంజీవి బదులిచ్చారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో రాష్ట్ర అభి సివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమానికి పలువురు పారిశ్రామికవేత్తలు, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఇక సినిమాల విషయానికొస్తే, చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానుంది.

## భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా ప్రణయం ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11

కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దశాబ్దాల పాటు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు ప్రణబ్ ముఖర్జీ, దేశానికి చేసిన సేవలు అమూల్యం. వారి అచంచల నిబద్ధత, అనుభవం, ప్రజలపట్ల ప్రేమ తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. ఈ కార్యక్రమంలో డా. మల్లు రవి చామల కిరణ్ కుమార్ రెడ్డి , అనిల్ కుమార్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు

## ఇఆర్‌సి ప్రతిపాదనలపై సిఎం స్పందించాలి




నివాస్ న్యూస్ ప్రతినిధి


అమరావతి బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకు చిత్తశుద్ధి ఉంటే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) రూపొందించిన ప్రతిపాదనలపై తక్షణమే స్పందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రూ.15 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తున్నట్లు ప్రకటన చేయాలని కోరారు. గతంలో ప్రజలపై మోపిన మరో రూ.15 వేలు కోట్ల సర్దుబాటు ఛార్జీలను సైతం రద్దు చేయాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. విద్యుత్ చార్జీల పెంపుపై ఎపిఇఆర్‌సి ప్రతిపాదనలకు, ముఖ్యమంత్రి ప్రకటనలకు పొంతన లేదన్నారు. రూ.15,651 కోట్ల మేర చార్జిల వడ్డనకు ఎపిఇఆర్‌సి సర్వం సిద్ధం చేస్తుంటే, బిల్లులు పెంపుపై ప్రజాభిప్రాయానికి ప్రకటన ఇచ్చినా, చార్జీల భారం పడదని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. అధికారం చేపట్టిన ఏడాదిన్నరలోనే జనాలకు సర్దుబాటు పేరుతో గుండెపోటు తెప్పించారు. చంద్రబాబు మాటలు నమ్మి ఓట్లు వేసిన పాపానికి రాష్ట్ర ప్రజలకు ఏడాదికో హై టెన్షన్ షాక్ ఇస్తున్నారని విమర్శించారు.










# 17న జాతీయ పెన్షనర్ దినోత్సవం. ఘనంగా జరుపుకుందాం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.జాతీయ పెన్షనర్ల దినోత్సవం డిసెంబర్ 17 ను పురస్కరించుకొని, ఈనెల 11న శ్రీ సత్యసాయి మందిరంలో మక్తల్ పెన్స నర్స సంఘం అధ్యక్ష కార్యదర్శులు, బి. గోపాలం ,బి. భాస్కర్, 20 మంది సభ్యులు సమావేశమై ప్రతి నెల రెండవ శనివారం జరగాల్సిన సమావేశము ఈ నెల13 నకు బదులుగా, ఈనెల 17న జాతీయ పెన్షనర్స్ దినోత్సవము రోజున బుధవారము ఉదయము 10 గంటలకు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం వాసవి దేవాలయం నందు జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, కృష్ణ ,మాగనూర్, మక్త ల్, నర్వ మండలాలలో రిటైర్మెంట్ అయిన450 మంది విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులందరూ కార్యక్రమానికి రావాలని, అందరికీ ఘన సన్మానము, అలాగే మధ్యాహ్న భోజన వసతి కూడా కలదని అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్ తెలిపారు. భోజన వసతి పెన్షనర్స్ సంఘం కోశాధికారి అన్నదాత సిద్ధి లింగయ్య ఏర్పాటు చేస్తున్నారని, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సభ్యులకు సన్మానానికి అవసరమైన శాలువాలు సమకూరుస్తారని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. అలాగే గత రెండు సంవత్సరముల నుండి రిటైర్మెంట్ అయినా ఉద్యోగులకు రావాల్సిన, వారు దాచుకున్న బెనిఫిట్స్ ఇవ్వకుండా విశ్రాంత ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని, వెంటనే ఏడు వేల మందికి రావాల్సిన 20వేల కోట్లు వెంటనే చెల్లించాలని ,పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను నగదు రూపంలో చెల్లించాలని, కొత్త పిఆర్సిని వెంటనే అమలు పరచాలని ,విశ్రాంత ఉద్యోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని, విశ్రాంత ఉద్యోగులను హింసించడం మాను కోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి సిద్ధి లింగయ్య, రాష్ట్ర నిర్వాహక సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు కిష్టయ్య గౌడ్, అరుణ, 30 మంది సభ్యులు పాల్గొన్నారు.

# మానవతా సేవలో పోలీసులు వృద్ధులు, వికలాంగులకు చేయూతనిస్తూ బందోబస్తు నిర్వహణలో పోలీసుల సేవలు ప్రశంసనీయం.



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా కోస్గి, గుండుమల్, మద్దూర్, కొత్తపల్లి మండలాల పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తుతో పాటు ప్రజలకు సహాయం చేస్తూ పోలీసులు తమ సేవలను మరింత విస్తరించారు. ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధ, వికలాంగ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కర్రలు పట్టుకుని నెమ్మదిగా వచ్చేవారికి చేయి పట్టుకొని సహాయం చేయడం, వీల్చైర్పై వచ్చిన వికలాంగులను బూత్ వరకు తీసుకెళ్లడం, నీళ్లు అందించడం, క్యూలో నిలబడలేని వారికి ముందుగా సహాయం చేసేలా మార్గనిర్దేశం చేయడం వంటి సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు సిబ్బంది చురుకుగా వ్యవహరిస్తూ, శాంతియుత మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉన్నారు. ఎన్నికల విధుల్లో పాటించాల్సిన కోడ్ ఆఫ్ కండక్ట్ను పూర్తి స్థాయిలో పాటిస్తూ, ప్రజలు ఎటువంటి భయం లేదా ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు చేపట్టారు. వృద్ధులు, వికలాంగులకు పోలీసుల ఈ సేవలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఎన్నికల రోజున బందోబస్తుతో పాటు మానవతా సేవలందించడం ద్వారా పోలీసులు ప్రజలకు చేరువైన సేవాస్ఫూర్తిని మరొకసారి చాటిచెప్పారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మక్తల్ నియోజకవర్గం: నర్వ మండలంలోని లంకల గ్రామంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మరియు ఉమారాయిరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు లంకాల గ్రామ మాజీ బి ఆర్ ఎస్ సర్పంచ్, ఎంపీటీసీ చంద్రకళ మరియు నర్వ మండల నాయకుడు విజయ్ వారి వెంట 30 మంది,కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్,వాకిటి శ్రీహరి.అన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.ఎన్నికల ప్రక్రియ మొత్తం మూడు దశలు పూర్తిగా ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసీసీ పూర్తి స్థాయిలో అమల్లోనే ఉంటుందని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు. మొదటి దశలో నారాయణపేట జిల్లా నాలుగు మండలాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఫలితాలు వచ్చినా, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సమావేశాలు, బైక్ ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. శాంతి - భద్రతల పరిరక్షణ కోసం ఎంసీసీ పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలను ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలవేళ అపశృతులు!






**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత పంచయతీ ఎన్నికల గురువారం ఉదయం నుండి పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూ కట్టటంతో 9 గంటలకు 19.58 శాతం పోలింగ్ నమోదైంది. మహబూబా బాద్ జిల్లాలో అత్యధికంగా 28.87 శాతం పోలింగ్ కాగా..

అత్యల్పంగా ఆసిఫాబాద్ లో 7.85 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 1 గంట వరకే పోలింగ్ జరగనుండటంతో ఓటర్లు తమ ఓటు హాక్కు వినియోగించుకోవాలని అధికారులు పిలుపు నిచ్చారు.

ఎన్నికలవేళ అపశృతి

సూర్యాపేట జిల్లా నూతన కల్ మండలం మిర్యాల పోలింగ్ కేంద్రంలో డ్యూటీ లో ఉన్న హెడ్కానిస్టేబుల్ యాదగిరికి ఆకస్మికంగా గుండెపోటు వచ్చింది. వెంటనే అప్రమత్తమైన అక్కడున్న పోలీసులు సీపీఆర్ చేసి ప్రాథమిక చికిత్స అందించారు. తరువాత సూర్యాపేటలోని ఆసుపత్రికి తరలించారు.

బిఆర్ఎస్,కాంగ్రెస్, వర్గాల మధ్య ఘర్షణ!

బీఅర్ఎస్, కాంగ్రెస్,వర్గాల మధ్య ఘర్షణ నల్గొండ జిల్లా కొర్లపహాడ్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు గొడవకు దిగారు. ఇరువర్గాలు పరస్పరం దాడి చేసుకోవ డంతో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు గ్రామంలో భారీగా మోహరించారుదీంతో ఎప్పుడు ఏం జరుగుతుం దోనని స్థానికుల్లో భయాందోళన నెలకొంది.

కాంగ్రెస్ కార్యకర్త ఇంటికి నిప్పు!

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం కొండవనమాల గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త సింగాల వెంకటేశ్వర్లు ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. అయితే, కుటుంబ సభ్య లు తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. రాజకీయ కక్షల కారణంగానే నిప్పుపెట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుడిగండ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెద్ద నరసింహులకు మద్దతుగా గురువారం ఉదయం మా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి నరసింహ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడులు గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కి ఉంగరం గుర్తుపై ఓటు వేసి వేయించే ప్రజలు గెలిపించాలని కోరారు పార్టీ అభ్యర్థి సామ్యుడు నిజాయితీపరుడు అని అలాంటి వారిని ఎన్నుకోవడం వలన గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు కావున గ్రామస్తులంతా ఆయనకు మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పెద్ద నరసింహులు మాజీ ఎంపీటీసీ నర్సిరెడ్డి మాజీ సర్పంచి కిష్టప్ప రాము వెంకటేశ్వర రెడ్డి హనుమంతు నారాయణ హనుమంతు బాలప్ప శ్రీనివాసులు శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు

# రాంపల్లి మహంకాళి గుడిలో అయ్యప్ప స్వామి 18వ మహాపడిపూజ ఘనంగా



నివాస్ న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం సర్కిల్ డిసెంబర్ 11 ప్రతినిధి సంతోష్ కుమార్ రాంపల్లి మహంకాళి ఆలయం పరిసరాల్లో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి 18వ మహాపడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలో ప్రధాన అతిథిగా మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందిన అనంతరం ఆయన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, పంభాల రమేష్, కుమార్, మహాకాళి ఆలయ కమిటీ చైర్మన్ భూమయ్య, పొట్ట శ్రీశైలం, ఓం సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం భక్తుల సందడి, స్వామి నామస్మరణతో సందడిగా సాగింది.

# ట్రక్కు లోయలో పడి 21 మంది మృతి?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

అరుణాచల్ ప్రదేశ్ అంజా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, కూలీలతో వెళుతున్న ట్రక్కు లోయలో పడి 21 మంది దుర్మరణం చెందారు మూడు రోజుల క్రితం జరిగిన ఈ దుర్ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. అయితే ఈ ప్రమాదం నుంచి ఒక్కడు మాత్రం ప్రాణాలతో బయట పడినట్లు పేర్కొన్నారు. ప్రాణాలతో బయటపడ్డ వ్యక్తి వల్లనే ఈ ప్రమాదానికి సంబంధించిన సమాచారం ఈరోజు వెలుగులోకి వచ్చింది. అంజా జిల్లాలోని చాగ్లగాం ప్రాంతంలో కార్మికులను తీసుకెళ్తున్న ట్రక్కు మోటగిల్న్ వద్ద ఇరుకుగా ఉన్న పర్వత మార్గం లో ట్రక్కు అదుపుతప్పడంతో లోతైన లోయలోకి దూసుకెళ్లినట్లు అంజా జిల్లా ఎస్పీ అనురాగ్ ద్వివేది, చెప్పారు. ఆ సమయంలో ఆ ట్రక్కులో ఇరవై రెండు మంది కార్మికులు ఉన్నారు, ఈ కార్మికులలో 19 మంది అస్సాంలోని టిన్సుకియా జిల్లాలోని గిలాపుకురి టీ ఎస్టేట్ నివాసితులుగా గుర్తించారు. ఇందుకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సహాయకచర్యల్లో నీమగ్న మయ్యారు. ప్రస్తుతం సంఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 13 మంది కార్మికుల మృతదేహాలను వెలికితీశారు. మిగిలిన కార్మికుల మృతదేహాల కోసం అన్వేషణ జరుగుతోంది. గురువారం హైలాంగ్-చాగ్లఘం రోడ్డులోని మెటెంగ్లియాంగ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కార్మికులందరూ అస్సాంలోని టిన్సుకియా జిల్లాలోని గెలాపుఖురి టీ ఎస్టేట్కు చెందినవారు. కాంట్రాక్టుపై పని చేయ డానికి వారు అరుణాచల్ ప్రదేశ్లోని ఒక ప్రాజెక్ట్ సైట్కు ప్రయాణిస్తున్నారు. ఇరుకైన మలుపులు, లోతైన లోయలతో కూడిన ప్రమాదకరమైన రహదారిపై ఈ ఘటన జరిగింది. మృతుల్లో బుధేశ్వర్ దీప్, రాహుల్ కుమార్, సమీర్ దీప్, జాన్ కుమార్, పంకజ్ మంకీ, అజయ్ మంకీ, బిజయ్ కుమార్, అభయ్ భూమిజ్, రోహిత్ మంకీ, బీరేంద్ర కుమార్, అగోర్ తంతి, ధీరేన్ చెటియా, రజనీ నాగ్, దీప్ గోవాలా, రామ్చ్బాక్ సోనార్, సొనాతన్ నాగ్, సంజయ్ కుమార్, కరణ్, కరణ్, కరణ్, కరణ్, జోన కుమార్, కరణ్, జోన మరో ముగ్గురు కార్మికులను ఇంకా గుర్తించలేదు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించారు.

# అఖండ2 మూవీ మేకర్స్కు మరో షాక్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

సినిమా టికెట్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ తెలంగాణ హైకోరులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన శ్రీనివాస్ రెడ్డి అనే న్యాయవాది లంచ్ మోషన్ పిటిషన్ విచారించేందుకు హైకోర్టు అనుమతి టికెట్ ధరలతో పాటు ప్రత్యేక షోల నిర్వహణపై కూడా విచారణ జరపనున్న తెలంగాణ హైకోర్టు.

# గెలుపోటములు కాదు.. ప్రయత్నం ముఖ్యం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు : స్థానిక టిజెపిఎస్ కాలేజీలో రెండ్రోజులపాటు నిర్వహించే 'మెగా స్పోర్ట్స్ మీట్-2025' గురువారం ప్రారంభమైంది. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, క్యారమ్స్, షాట్పుట్, పరుగుపందెం, లాంగ్జంప్ పోటీల్లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడ్డారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇంటర్ విద్య ఆర్ఐఒ జి.సునీత హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, అయితే ప్రయత్నం చాలా ముఖ్యమని చెప్పారు. విద్యార్థులలో దాగిఉన్న క్రీడానైపుణ్యాలు వెలికి తీయడానికి ఈ పోటీలు దోహద పడుతాయన్నారు. కళాశాల సెక్రటరీ కెవి బ్రాహ్మం మాట్లాడుతూ విద్యాసంస్థలు విద్యతో పాటు క్రీడలకు కూడా పెద్ద పీటవేయాలని, తద్వారా విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృడంగా ఉండి అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు.

# భారత్ లో భారీ పెట్టుబడులు పెట్టనున్న అమెజాన్.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

వచ్చే ఐదేళ్లలో అమెజాన్రూ.314 లక్షల కోట్ల పెట్టుబడులు. ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతుల్లో వృద్ధి, ఉద్యోగాలను సృష్టించడానికి నిధులను ఖర్చు చేయబోతున్నట్లు వెల్లడి. ఎగుమతులు 80 బిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటన.

## జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ ఎస్ పి ఆర్ హిల్స్ గ్రౌండ్ లో అగ్ని ప్రమాదం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

మంటల్లో దగ్ధమవుతున్న మూడు కార్లు, ఒక ఆటో ఫైర్ ఇంజన్ కి సమాచారం ఇచ్చిన స్థానికులు ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది..

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు




**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

నీటి పథకాల కోసం రూ.9,514 కోట్లతో 506 ప్రాజెక్టులు విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల కేటాయింపు అమరావతిలో 5 కంపెనీల ప్రాజెక్టులకు ఆమోదం రిలయన్స్ కన్స్యూమర్ యూనిట్‌కు ప్రత్యేక ప్రోత్సాహకం అమరావతిలో గవర్నర్ బంగ్లా, దర్బార్ హాల్.. గెస్ట్‌హౌస్‌ల నిర్మాణాల బిడ్‌లకు అనుమతి వైజాగ్–చెన్నై కారిడార్ పనులకు కేబినెట్ ఆమోదంకుప్పంలో పాలర్ నదిపై నాలుగు చెక్‌డ్యామ్‌లకు.. సవరించిన అనుమతులకు ఆమోదం–పార్థసారథి 417 భాషా పండిట్‌లకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి

## సర్పంచ్ ఎలక్షన్స్.. తల్లిపై కూతురు విజయం



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లిలో సర్పంచ్ ఎన్నికల్లో తల్లిపై కూతురు విజయం సాధించింది. తల్లికి బి ఆర్ ఎస్ కూతురుకు కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఉండగా.. కూతురు సుమలత 91 ఓట్ల మెజార్టీతో తల్లిపై గెలుపొందింది.

## పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రారంభం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. 3,834 సర్పంచి పదవులకు 12,960 మంది అభ్యర్థులు.. 27,628 వార్డు సభ్యుల స్థానాలకు 65,455 మంది పోటీ చేస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. 37,562 పోలింగ్ కేంద్రాల్లో 56,19,430 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించి.. ఫలితాలను ప్రకటిస్తారు. అనంతరం వార్డు సభ్యులతో సమావేశాలు నిర్వహించి.. ఉపసర్పంచి ఎన్నికలు నిర్వహిస్తారు.

## మాతృ మరణాలను నిరోధించండి : కలెక్టర్

పల్నాడు జిల్లా : కాన్పు, తదనంతర మాతృ మరణాలను నిరోధించాలని వైద్యారోగ్య శాఖాధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. జిల్లా స్థాయి మాతృ మరణాల పర్యవేక్షణ కమిటీ సమావేశం నరసరావుపేటలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించగా కలెక్టర్ మాట్లాడుతూ హైరిస్క్ ప్రెగెన్సీలపై ఉన్నతాధికారులకు క్షేత్రస్థాయి సిబ్బంది ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలు, గర్భిణుల ఆరోగ్య, ఆదాయ స్థితిగతులను బట్టి హైరిస్క్ ప్రెగెన్సీలను గుర్తించాలని చెప్పారు. జిల్లాలో చోటు చేసుకున్న 5 మాతృ మరణాలపై సంబంధిత అధికారుల నుంచి వివరణ కోరారు. బాధితుల కుటుంబీకుల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, ఇండియన్ మెడికల్ అసోసియేషనన్ ప్రతినిధి గౌతమి, డిసిహెచ్ఎస్ ఎం.ప్రసూన, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రాంబాబు, డిఎల్ఓ

## మీకంటే అసదుద్దీన్ ఓవైసీ బెటర్ అంటూ తెలంగాణ బీజేపీ ఎంపీలకు చురకలంటించిన ప్రధాని మోడీ



**డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

తెలంగాణ బీజేపీ ఎంపీల అల్పాహార విందులో కామెంట్స్ సోషల్ మీడియాలో మీకంటే అసదుద్దీన్ ఓవైసీ యాక్టివ్‌గా ఉన్నాడు.. పద్దతి మార్చుకోవాలని మోడీ హితబోధ.

## నేడు క్యాబినెట్ భేటీ కీలక నిర్ణయాలకు ఛాన్స్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం ఇవాళ సమావేశం కానుంది. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పారిశ్రామిక రంగం, అమరావతికి నాబార్డు రుణం, పలు అభివృద్ధి పనులపై చర్చించనుంది. గవర్నర్ నివాసంగా కొత్తగా లోక్భవన్ నిర్మాణానికి టెండర్లు, జుడీషియల్ అకాడమీకి పరిపాలన అనుమతులు ఇవ్వనుంది. అలాగే పలు సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది.


## అఫ్గాన్‌పై పాక్ దాడులను ఖండిస్తున్నాంభారత్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

అఫ్గానిస్థాన్‌పై పాక్ వైమానిక దాడులను ఐరాస భద్రతా మండలిలో భారత్ ఖండించింది. చిన్నారులు, మహిళలు, క్రికెటర్లపై దాడులు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ అన్నారు. వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను తాము సమర్థిస్తున్నట్లు చెప్పారు. ఐఎస్ఐఎల్, అల్‌ఖైదా, లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్ర సంస్థలు సరిహద్దు ఉగ్రవాదంలో పాల్గొనకకుండా చేయాలని నొక్కి చెప్పారు.

## ఆ ఇద్దరు ఐఏఎస్లకు బిగ్ షాక్ నోటీసులు జారీ చేసిన హైకోర్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

హైకోర్టు ఆదేశాలను ధిక్కరించి, ఆర్టీఐ చట్టం ప్రకారం సమాచారం ఇవ్వలేదని వడ్డం శ్యామ్ దాఖలు చేసిన పిటిషన్పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఆర్టీఐ అప్పీలేటు అధికారులుగా ఉన్న మాజీ జీహెచ్ఎంసీ కమిషనర్ కె. ఇలంబర్తి, ప్రస్తుత కమిషనర్ ఆర్.వి కర్ణన్లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలున్నా సమాచారం ఇవ్వడానికి ఇబ్బంది ఏంటని న్యాయమూర్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఐఏఎస్లపై కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని కోరింది.

## విజయవాడ నేటి నుంచి ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణ.




**విజయవాడ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

ఈ నెల 15 వరకు భవానీ దీక్షల విరమణకు ఏర్పాట్లు.. నేడు ఉదయం 6.30 గంటలకు హోమగుండాల అగ్ని ప్రతిష్ఠాపన.నేడు ఉదయం 6 గంటలకు ప్రధాన ఆలయం నుంచి జ్యోతులతో ప్రదర్శన.. ఉదయం 7 గంటల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులకు అనుమతి. రేపటి నుంచి తెల్లవారుజామున 3 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలు.. భవానీ దీక్షల సమయంలో అంతరాలయ దర్శనాలు రద్దు. అన్ని ఆర్జిత సేవలు, టికెట్ దర్శనాలు రద్దు చేసిన దేవస్థానం.. ఐదు క్యూలైన్లలో భవానీ దీక్షదారులకు ఉచిత దర్శనానికి అనుమతి. భక్తుల భద్రత పర్యవేక్షణకు 320 సీసీ కెమెరాలతో నిఘా.. కొండ దిగువన ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు. భారీగా భక్తుల రాక దృష్ట్యా 28 వైద్య శిబిరాలు ఏర్పాటు.

## అమరావతి : సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ముగిసిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం.



**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

44 అజెండా అంశాలతో ఏపీ మంత్రివర్గ సమావేశం. రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు ఆమోదం. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు ప్రాజెక్టులు. అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి ఆమోదం. రూ.532 కోట్లతో సీడ్ యాక్సెస్ రహదారిని 16వ నెంబర్ జాతీయ రహదారికి అనుసంధాన పనులకు ఆమోదం కుప్పంలో పాలేరు నదిపై చెక్‌డ్యామ్‌ల నిర్వహణకు పరిపాలన అనుమతులకు ఆమోదం.గిరిజన సంక్షేమ శాఖలో 417 భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్.

## పల్లెల్లో ప్రశాంతంగా సర్పంచ్ ఎన్నికలు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

తెలంగాణ పల్లెల్లో సర్పంచ్, వార్డు, సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతు న్నాయి, తెలంగాణలో తొలి దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 4,236 గ్రామపంచాయతీ లలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 395 గ్రామాల్లో ఇప్పటికే సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐదు గ్రామాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. దీంతో 3,834 గ్రామపంచా యతీలకు గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతోంది. 12,960 మంది సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల పదవుల కోసం 65,455 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సర్పంచ్ స్థానాలకు సగటున 3.38 మంది,



వార్డు స్థానాలకు సగటున 2.36 మంది పోటీ పడుతున్నారు. కాగా.. మధ్యాహ్నం 2 గంటల తరువాత లెక్కింపు ప్రారంభం అవుతుంది. అనంతరం ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తారు. ఉపసర్పంచ్‌ను సైతం ఈరోజు సాయంత్రమే ఎన్నుకొననున్నారు.

## అభివృద్ధిలో మడమతిప్పని ఎమ్మెల్యే అమిలినేని కి అండగా కౌన్సిలర్లు.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

కుల రాజకీయాలు చేయడం మా సంస్కృతి కాదు

వాల్మీకి కులానికి చెందిన తలారి గౌతమి ని మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్నాం

అభివృద్ధికి అండగా నిలిచిన కౌన్సిలర్లు అందరికి ధన్యవాదాలు

రాష్ట్రం అభివృద్ధిలో ఆ చంద్రుడు కళ్యాణదుర్గంలో ఈ సురేంద్రుడి అభివృద్ధి రాజకీయం

మున్సిపాలిటీ అభివృద్ధికి వైసీపీ ఎంత అడ్డగించిన కళ్యాణదుర్గం రూపు రేఖలు మారుస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

అభివృద్ధికే పట్టం కట్టిన మున్సిపల్ కౌన్సిలర్లు

ఎమ్మెల్యే అమిలినేని అభివృద్ధితో మారనున్న కళ్యాణదుర్గం రూపు రేఖలు

నూతన మున్సిపల్ చైర్మన్ గా తలారి గౌతమి సోమశేఖర్ ఎన్నిక

మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన తలారి గౌతమి సోమశేఖర్

తెలుగుదేశం అభ్యర్థి చైర్మన్ కావడంతో మున్సిపాలిటీలో పరుగులు పెట్టనున్న అభివృద్ధి



ఎమ్మెల్యే అమిలినేని అభివృద్ధి మార్కుతో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ తెలుగుదేశం కైవసం

మున్సిపాలిటీ తెలుగుదేశం కైవసం చేసుకోవడంతో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు అభివృద్ధిలో వెనుకబడిన కళ్యాణదుర్గాన్ని అభివృద్ధిలో ముందుకు నడుపుతాం.. 11 అనేది వారి పార్టీకి అచొచ్చిన నంబర్ ఇక్కడ కూడా 11 మందే వచ్చారు. అది కూడా 11 తారీకు కావడం విశేషం

## బాధ్యతలు చేపట్టిన నూతన డిఇఒ సలీంబాషా

గుంటూరు : గుంటూరు నూతన డిఇఒ డాక్టర్ షేక్.సలీంబాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంగలూరు డైట్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సలీంబాషా బదిలీల్లో భాగంగా గుంటూరుకు వచ్చిన విషయం తెలిసిందే. బాధ్యతలు స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాను కలిశారు. ఈ సందర్భంగా నూతన డిఇఒకు పలువురు విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు శుభాకాంక్షలు తెలిపాయి. హెచ్ఎంల సంఘం, యుటిఎఫ్, ఎస్టియు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమైన డిఇఒ మాట్లాడుతూ సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.కాగా బుధవారమే సి.వి.రేణుక డిఇఒ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు.

ప్రైవేట్ స్కూల్ మైనార్టీ యాజమాన్యం శుభాకాంక్షలు

నూతన డిఇఒగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ షేక్.సలీంబాషాకు గుంటూరు నగరంలోని ప్రైవేట్ స్కూల్ మైనార్టీ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది. డిఇఒ కార్యాలయంలో నూతన డిఇఒను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పరిణామాలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

ఏపీలో కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయి.. టీడీపీతో సమన్వయం బాగుందన్న ప్రధాని మోదీ.వైసీపీని ఇంకా టార్గెట్ చేయాలని బీజేపీ ఎంపీలకు సూచన.. సోషల్ మీడియాలో మరింత చురుగ్గా వ్యవహరించాలన్న ప్రధాని. తెలంగాణలోనూ పార్టీ మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి.. ప్రతిపక్ష పాత్రను మరింత సమర్థవంతంగా పోషించాలి. సోషల్ మీడియాలోనూ తెలంగాణ బీజేపీ వెనుకబడిందన్న మోదీ.. తెలంగాణలో బీజేపీ సోషల్ మీడియా కన్నా అసదుద్దీన్ సోషల్ మీడిగా బాగా పనిచేస్తుందన్న మోదీ ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారానే ప్రజలకు ఎక్కువగా చేరువవుతాం : ప్రధాని మోదీ

# పల్నాడు మాచర్ల కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు.




**పల్నాడు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి. గుండ్లపాడు జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న పిన్నెల్లి సోదరులు. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ రద్దు చేయడంతో కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు.

# ఉద్రిక్తతల నడుమ లింగంపల్లిలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి విజయం

## మల్లయ్య హత్య ఘటన తర్వాత జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో చిన్న వెంకన్న 96 ఓట్ల ఆధిక్యంతో విజయం



**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు ఉద్రిక్త పరిస్థితుల్లో నిర్వహించబడ్డాయి. గ్రామంలో నిన్న చోటుచేసుకున్న బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య హత్య ఉదంతం రాజకీయ వేడి రగిలించింది. ఈ ఘటనకు సంబంధించి కాంగ్రెస్ నాయకుల పేర్లు వినిపించడం స్థానికంగా పెద్ద సంచలనమే. ఘటన తర్వాత గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొనగాఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు అనుకూలంగా వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి మదాసు చిన్న వెంకన్న 96 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గ్రామంలో జరిగిన హత్య ఘటన నేపథ్యంలో వచ్చిన ఈ ఫలితం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. పోలీసులు ఇంకా గ్రామంలో శాంతిభద్రతల నిమిత్తం మోహరించి ఉండగా, ఉద్రిక్త పరిస్థితులు పూర్తిగా దిగమింగే వరకు పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు తెలిపారు.

# పల్నాడు పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్ విధించిన మాచర్ల కోర్టు.



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

నెల్లూరు జైలుకు పిన్నెల్లి సోదరుల తరలింపు. గుండ్లపాడు టీడీపీ నేతల జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న పిన్నెల్లి సోదరులు. కేసులో ఏ-6 మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ-7 పిన్నెల్లి వెంకటరామిరెడ్డి.

# కాగ్నిజెంట్, సత్వాతో పాటు విశాఖలో మరో 7 ఐటీ సంస్థలకు రేపు శంకుస్థాపన

## ఐటీ సంస్థలకు శంకుస్థాపన, శిలా ఫలకాలను ఆవిష్కరించనున్న మంత్రి లోకేష్

**అమరావతినివాస్ న్యూస్ డిసెంబర్ 11**

ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సంస్థ కాగ్నిజెంట్, రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ తో పాటు విశాఖపట్నంలో మరో 7 ఐటీ సంస్థల క్యాంపస్ ల నిర్మాణాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు భూమిపూజతో పాటు భూమిపూజ శిలాఫలకాలను ఆవిష్కరించనున్నారు. విశాఖ మధురవాడలో 1.టెక్ తమ్మిన , 2.నాన్ రెల్ టెక్నాలజీస్ 3.ఏసీఎన్ ఇన్ఫోటెక్, కాపులుప్పాడలో 4.ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ , 5.ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ 6.మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ 7.క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు శంకుస్థాపనతో పాటు శిలాఫలకాలను ఆవిష్కరించనున్నారు.

1.టెక్ తమ్మిన

విశాఖ మధురవాడలోని ఎస్పీఎల్-4, హిల్ నెం-2లో ఏర్పాటుకానున్న టెక్ తమ్మిన సంస్థ రూ.62 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 500 మందిగి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం అమెరికాలో ఉంది. నెదర్లాండ్స్, దుబాయ్, ఇండియాలో తన సేవలను అందిస్తోంది.

2.నాన్ రెల్ టెక్నాలజీస్

విశాఖ నాన్ ఐటీ సెజ్, హిల్ నెం-2లో ఏర్పాటుకానున్న నాన్ రెల్ టెక్నాలజీస్ సంస్థ రూ.50.60 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 567 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

3.ఏసీఎన్ ఇన్ఫోటెక

విశాఖ ఐటీ సెజ్ హిల్ నెం-2లో ఏర్పాటుకానున్న ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్ సీఎం సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.30 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఏసీఎన్ ఇన్ఫోటెక్ సంస్థ 12 నెలల్లో తన వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించనుంది.

4.ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్

విశాఖ భీమిలిలోని కాపులుప్పాడలో ఏర్పాటుకానున్న ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ రూ.140 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2,600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

5.ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్

విశాఖ భీమిలి మండలం కాపులుప్పాడలో ఏర్పాటుకానున్న ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ సంస్థ రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

6.మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్

విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్ లో ఏర్పాటుకానున్న మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ రూ.109.73 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 1,775 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

7.క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్

విశాఖ కాపులుప్పాడలో ఏర్పాటుకానున్న క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.115 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.



# డిసెంబర్ 12న ప్రజా భవన్‌కు తరలి రండి.

**ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏకమవుదాం**
**ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**హైదరాబాద్, డిసెంబర్ 11 ౧ నివాస్ న్యూస్:**

ఎన్‌హెచ్ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) ఉద్యోగులు నెలలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోరుతూ, డిసెంబర్ 12న హైదరాబాద్ ప్రజా భవన్ వద్ద భారీ సమ్మేళనానికి ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవ్వాలని ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎంలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంతమంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఔట్‌సోర్సింగ్ లోకి మార్చే నిర్ణయం ఉద్యోగులపై అన్యాయం అవుతుందని, ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని,అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధనకై డిసెంబర్ 12 ఉదయం 10:30 గంటలకు ప్రజా భవన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రతి ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పంచాయతీ పోరు సర్పంచ్‌గా 82 ఏళ్ల వృద్ధురాలు



**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

తెలంగాణ పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో 82 ఏళ్ల కాసిపేట వెంకటమ్మ విజయం సాధించారు. వయసు పైబడినా గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, పలు చోట్ల అభ్యర్థులు విజయం సాధించి సంబరాలు చేసుకుంటున్నారు.

# సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క





**ములుగు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

ములుగు మండలంలోని జంగాలపల్లి,ఇంచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు కూనురు అశోక్ గౌడ్,మరియు ఇంచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ముశినేపల్లి కుమార్ గౌడ్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొని గ్రామస్థులను కోరిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు

# స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

స్థానిక సంస్థల ఎన్నికలు రెండవ విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ములుగు వెంకటాపూర్ మండలాల్లో గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు కాసిందేవిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మరియు వెంకటాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ని గెలిపించాలని ప్రచారంలో పాల్గొని గ్రామస్థులను కోరిన మంత్రి సీతక్క కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు

# ఫోన్లో ఎక్కువసేపు మాట్లాడొద్దు అన్నందుకు భర్తను నరికి చంపిపిలిన భార్య

అల్లూరి సీతారామరాజు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11 చింతపల్లి మండలం మేడూరు గ్రామంలో భార్య దేవి రోజు ఎవరితోనో ఫోన్లో ఎక్కువసేపు మాట్లాడటం గమనించిన భర్త ఎందుకు ఎక్కువసేపు మాట్లాడుతున్నావు. అలా ఎవరితో పడితే వాళ్లతో ఎక్కువసేపు అలా మాట్లాడకూడదు అని చెప్పి మందలించాడు. దీని గురించి కాసేపు వాగ్వాదం జరిగింది ఆ తర్వాత భర్త 45 సంవత్సరాల రాజారావు నిద్రపోతున్న సమయం చూసి గొడ్డలిలి తీసుకుని తలపై నలిరిలికింలిది. విషయం తెలుసుకున్న స్థానికులు హుటాహుటిన వైజాగ్ కేజీహెచ్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.



# గోవా నైట్ క్లబ్ యజమానులు థాయ్ లాండ్ లో అరెస్ట్

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11

నైట్ క్లబ్ లో అగ్నిప్రమాదం తర్వాత థాయ్ లాండ్ కు పరారైన లూథ్రా బ్రదర్స్ బ్లూకార్నర్ నోటీసులు జారీ చేసిన ప్రభుత్వం భారత ప్రభుత్వ విజ్ఞప్తితో లూథ్రా బ్రదర్స్ ను అరెస్ట్ చేసిన థాయ్ పోలీసులు గోవాలోని నైట్ క్లబ్ లో అగ్నిప్రమాదం జరిగి 25 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే క్లబ్ యజమానులు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రా థాయ్ లాండ్ పారిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా క్లబ్ నడుపుతూ 25 మంది మృతికి కారణమయ్యారని పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. అయితే, లూథ్రా బ్రదర్స్ పరారీలో ఉండడంతో భారత ప్రభుత్వం వారిపై బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేసింది. థాయ్ లాండ్ కు పారిపోయినట్లు గుర్తించిన పోలీసులు.. అక్కడి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాజాగా పుకెట్ లో దాక్కున్న లూథ్రా బ్రదర్స్ ను థాయ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి చేతికి సంకెళ్లు వేసిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. త్వరలోనే వారిని భారత్ కు పంపించనున్నట్లు థాయ్ లాండ్ పోలీసులు తెలిపారు.

మేం పారిపోలేదు..

అగ్ని ప్రమాదం తర్వాత థాయ్ లాండ్ పారిపోయిన లూథ్రా బ్రదర్స్ ఢిల్లీ హైకోర్టులో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. వారి తరఫున లాయర్ దాఖలు చేసిన ఈ పిటిషన్ లో తాము ఎక్కడికీ పారిపోలేదని చెప్పారు. బిజినెస్ మీటింగ్ కోసం థాయ్ లాండ్ వచ్చామని అందులో పేర్కొన్నారు. క్లబ్ నిర్వహణలో ఎలాంటి



నిబంధల ఉల్లంఘన జరగలేదని చెప్పారు. ఆ క్లబ్ నడుపుతున్న బిల్డింగ్ కు తాము యజమానులం కాదని వివరించారు. ప్రమాదం జరిగిన సమయంలో తాము క్లబ్ లో లేమని చెప్పారు. తాము ఢిల్లీలో విమానం దిగగానే పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందని, తమకు నాలుగు వారాల ట్రాన్సిట్ యాంటిసిపేటరీ బెయిల్ ఇవ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు.

# ఒక్సెన్ యూనివర్సిటీని సందర్శించిన తెలంగాణ సీఎం




సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11

సంగారెడ్డి జిల్లా సదాశివపేట కంకోల్‌లోని వోక్సెన్ యూనివర్సిటీ ని సందర్శించారు. మంత్రి దామోదర రాజనర్సింహ తో కలిసి యూనివర్సిటీలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ విభాగాలకు ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శించారు. వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీని పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంట వోక్సెన్ వ్యవస్థాపకులు, చాన్సలర్ ప్రవీణ్ కె పూల తో పాటు ఇతర సిబ్బంది ఉన్నారు.

# బ్యాంకు కొలువులు సుష్మా నాయుడు సొంతం

## ఏడాదిలో అయిదు ఉద్యోగాలు జర్నలిస్టు కుమార్తె సక్సెస్ స్టోరీ

జనరల్ కేటగిరీకి చెందిన వారంతా సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకే మొగ్గుచూపుతున్నారు.ఆ సాఫ్ట్ వేర్ పరిస్థితి ఇప్పుడు చాలా నీరసంగా ఉన్నప్పటికీ వేరే మార్గం లేదనుకుని ఆ ఉద్యోగాల కోసమే పోటీ పడుతుంటారు. ఈ అమ్మాయి కూడా మొదట్లో అలాగే ప్రయత్నించింది. కాని అక్కడ ఉన్న పరిస్థితి చూసి ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగాలపై దృష్టి సారించింది. హాజరైన పతి పరీక్షలలో సత్తా చాటింది.లక్షలాది మందితో పోటీపడి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడాదిలోనే అయిదు కీలకమైన ఉద్యోగాలను సాధించి ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది.

తూర్పు గోదారి జిల్లా కడియం మండలం దుళ్ల ఉప సర్పంచ్,సీనియర్ జర్నలిస్టు తోకల శ్రీనివాసరావు కుమార్తె సుష్మా నాయుడు బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను డ్రా చేసినంత సులువుగా ఈ ప్రభుత్వ బ్యాంక్ ఉద్యోగాలను సాధించి అందర్నీ అబ్బురపరుస్తుంది.తాజాగా దేశంలోనే గుర్తింపు కలిగిన ఇండియన్ బ్యాంకు (స్కేల్-1 ఆఫీసర్) అసిస్టెంట్ మేనేజర్ గా ఎంపికైంది.గత ఏడాది ఆగష్టు, నవంబరు నెలల్లో జరిగిన బ్యాంకు పరీక్షలలో తొలి ప్రయత్నంలోనే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్, ఇండియన్ బ్యాంకు ఆఫీసు అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎంపికైంది. ఒకే సారి మూడు ఉద్యోగాలు సాధించింది. వీటిలో ఏపీ గోదావరి గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ గా తిరుపతి సమీపంలో రైల్వే కోడూరు చిన ఓరంపాడు బ్రాంచ్ లో చేరింది. ఆ ఉద్యోగం చేస్తున్న నెల రోజులకే కీలకమైన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా (యుబిఐ) స్కేల్.1 ఆఫీసర్ అసిస్టెంట్ మేనేజర్ గా ఎంపికైంది. దీంతో గోదావరి గ్రామీణ బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేసి ఈ ఏడాది మే నెలలో పశ్చిమగోదావరి జిల్లా తణుకు సమీపంలో గల రేలంగి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ గా చేరింది.ప్రస్తుతం ఆ ఉద్యోగం చేస్తుంది.ఇంతలో ఇప్పుడు మరింత కీలకమైన ఇండియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ గా ఎంపికైనట్లు ఉత్తర్వులు రావడం విశేషం.

అసలు ఆ పట్టుదల ఎలా వచ్చిందంటే..

ఎవరైనా అనుకున్నది సాధించాలంటే అందుకు తగినంత కృషి,పట్టుదల, కసి ఉండాలి. మరి ఈ సుష్మా నాయుడుకి ఇవన్నీ ఎలా వచ్చాయో ఒకసారి పరిశీలిద్దాం. నర్సరీ నుంచి పదో తరగతి వరకు కడియం శ్రీ షిర్డీ సాయి స్కూల్లో చదివింది. ఇంటర్మీడియట్ రాజమహేంద్రవరం తిరుమలలో పూర్తి చేసింది. కంప్యూటర్ సైన్స్ కోర్స్ కి సబంధించి శ్రీనగర్ ఐఐటీ కి ఎంపికైంది. అయితే అపుడు అక్కడ యుద్ధ వాతావరణం ఉండడంతో అంత సురక్షితమైన ప్రాంతం కాదని తండ్రి శ్రీనివాసరావు అక్కడకు పంపించడానికి ఇష్టపడలేదు.చెన్నై సమీపంలో కంచి యూనివర్శిటీ లో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. అప్పటికే సాఫ్ట్ వేర్ ఫీల్డ్ బాగా వీక్ గా ఉంది. స్నేహితులందరూ ఎమ్మెస్ చేయడానికి అమెరికా వెళ్తున్నారని తను కూడా వెళ్ళింది. తీరా అక్కడికి వెళ్లాక చదువు పూర్తి చేసి అయిదారు సంవత్సరాలైనా ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్న చాలామందిని చూసింది. దీనికి తోడు ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ పెట్టే ఆంక్షలు. ఇలాంటి పరిస్థితులలో అక్కడ లక్షలాది రూపాయలు ఖర్చుబెట్టి చదివినా ఉద్యోగ అవకాశాలు అంతంత మాత్రంగానే ఉంటాయని పసి గట్టి కొన్ని నెలలకే తిరిగి ఇండియా వచ్చేసింది.అయితే గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకు ఖాతాదారులు పడే ఇబ్బందులు, కొందరు బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శించే చిరాకు



పరాకులు గుర్తించి ఈ బ్యాంకు ఉద్యోగం సాధించి సేవలు అందించాలని ప్రయత్నించడం మొదలుపెట్టింది.బాల్యం నుండి తెలుగు, ఆంగ్ల దినపత్రికలు చదవడం అలవాటు. దీంతో సామాజిక అంశాలపై పట్టు ఉండటంతో బ్యాంకు కొలువు లకు సన్నిద్ధమైంది. అలాగని కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరగలేదు. తను సొంతంగానే ఆన్ లైన్ ద్వారా సమాచారం సేకరించి ఈ పరీక్షలకు రేయింబవళ్ళు కష్టపడి ప్రయత్నించింది. తన టార్గెట్ ను సాధించింది.పూర్తి గ్రామీణ ప్రాంతం నుండి బ్యాంకు ఉద్యోగాలు సాదించేవారు తక్కువగానే ఉంటారు.సుష్మా ఇంత తక్కువ సమయంలో మొదటి ప్రయత్నంలోనే ఇన్ని ఉద్యోగాలు సాధించి ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది.

పల్లెల్లో ఇలాంటి మాటలు తప్పవు

అయితే ఈ సందర్భంగా సుష్మా తల్లిదండ్రులు శ్రీనివాసరావు,జ్యోతి లు ఎదుర్కొన్న పల్లెటూరు సమస్యలు కూడా ప్రస్తావించుకోవాలి. ఆ అమ్మాయిని ఉన్నత చదువు కోసం అమెరికా పంపిస్తే ఒక్కగాని ఒక అమ్మాయిని డబ్బు సంపాదనకు అమెరికా పంపించేసారు ఇక్కడ వాళ్ళ కున్నది చాలదా అన్నారు. అమెరికా నుంచి వచ్చేస్తే చదివే ఓపిక లేనప్పుడు అంత దూరం పంపించడం ఎందుకన్నారు. లక్షల మందితో పోటీపడి గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ పోస్ట్ సంపాదిస్తే ఊరూ పేరు లేని బ్యాంకు లో ఉద్యోగం వచ్చింది...ఏ నాయకుడికో లంచం ఇచ్చి తెచ్చుకున్నారన్నారు. ఇప్పుడు ఆ ఇరుగు పొరుగు వారి మాటలు ఆగాయి. అంటే వాళ్ళని తప్పు పట్టడం కాదు. వారికున్న విద్యా పరిజ్ఞానం అలాంటిది. అంటే పల్లెటూర్లో ఇలాంటివి కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పడానికి మాత్రమే ఇది.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన జూనియర్ ఎన్. టి.ఆర్






ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11 సోషల్ మీడియాప్లాట్ ఫామ్స్‌లలో, ఈ - కామర్స్ సంస్థలు తన అనుమతి లేకుండా ఫొటో, పేరు వాడుకోకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేసిన జూనియర్ ఎన్టీఆర్ అనుమతి లేకుండా జూనియర్ ఎన్టీఆర్ ఫోటో, పేరును వాడిన వారిపై మూడు

రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు తదుపరి విచారణ డిసెంబర్ 22కు వాయిదా

# సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం.

సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11

కూతురును ప్రేమిస్తున్నాడని నెపంతో పెళ్లి విషయం మాట్లాడుదామని ఇంటికి పిలిపించి అబ్బాయిని హత్య చేసిన అమ్మాయి తల్లిదండ్రులు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు కు చెందిన జ్యోతి శ్రావణ్ సాయి అలియాస్ శివ (20) ని బీరంగూడ సృజన లక్ష్మీ నగర్ కు చెందిన శ్రీజ (19) గత కొన్నేళ్లుగ ప్రేమలో ఉ ఒడడంతో పలుమార్లు హెచ్చరించిన కుటుంబ సభ్యులు. అమ్మాయి అబ్బాయి పదవ తరగతి వరకు ఒకే దగ్గర చదువుకొని, తర్వాత వేర్వేరుగా విద్యబ్యాసం చేస్తు ప్రేమలో ఉన్నారు. వీరిద్దరికి పెళ్లి విషయం మాట్లాడుకుందామని ఇంటికి పిలిచి ఒక్కసారిగా దాడి చేసిన కుటుంబ సభ్యులు మృతుడు మైసమ్మ గూడలోని సెయింట్ పీటర్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సీఎస్ఈ సెకండియర్ చదువుతున్న జ్యోతి శ్రావణ్ సాయి. మృతుడు ప్రస్తుతం కుత్బుల్లాపూర్ లో రూం తీసుకుని నివాసం ఉంటున్నాడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తరలింపుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న అమీన్ పూర్ పోలీసులు



# తెలంగాణ లో లక్షకుపైగా రేషన్ కార్డులు రద్దు కేంద్రం



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11

తెలంగాణ లో గత 10 నెలల్లో 1,40,947 రేషన్ కార్డులు రద్దయినట్లు కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో వెల్లడించింది.అనర్హులు, నకిలీ కార్డుల ఏరివేత, వలసలు, వ్యక్తుల మరణాలు వంటి కారణాలతో ఈ కార్డులు రద్దు చేసినట్లు తెలిపింది. %వ-ఖ్జ% లేదా ఆధార్ వెరిఫికేషన్ కాలేదన్న కారణంతో ఒక్క కార్డు కూడా రద్దు కాలేదని పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణ లో మొత్తం 56.60, ఆంధ్రప్రదేశ్ లో 88.37 రేషన్ కార్డులున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాది 50,681 కార్డులు రద్దయ్యాయి..!!

# బ్రహ్మంగారి మఠం ఉపాధి కార్యాలయంలో రక్తపు అడుగుల కలకలం



**కడప జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

ఉదయం స్వీపర్ తలుపులు తెరవగానే కనబడ్డ రక్తపు మరకలు.. భయాందోళనకు గురై అధికారులకు సమాచారం ఇచ్చిన స్వీపర్.. ఉపాధి అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు. విచారణ చేపట్టిన బ్రహ్మంగారిమఠం ఎస్.ఐ శివప్రసాద్.. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# తల్లిని దూషించాడని నేపంతో ఒక వ్యక్తి ని ఆటో డ్రైవర్ కత్తితో పొడిచి హత్య



**కాకినాడ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

కాకినాడ లోజరిగిన దారుణ ఘటనలో, తల్లిని దూషించాడనే కారణంతో ఓ వ్యక్తిని ఆటోడ్రైవర్ కత్తితో పొడిచి హత్య చేశాడు. తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం సమీపంలోని గోపాలపురానికి చెందిన కీర్తి సత్యనారాయణ (45) కాకినాడలో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. దుమ్ములపేటకు చెందిన ఆటోడ్రైవర్ అత్తిలి రంగాతో మద్యం సేవించి గొడవ పడినప్పుడు సత్యనారాయణ రంగా తల్లిని దూషించాడు. దీనికి ప్రతీకారంగా, మంగళవారం మధ్యాహ్నం సత్యనారాయణ చెప్పులు కుడుతున్న చోటుకు వచ్చిన రంగా, అతని గుండెల్లో కత్తితో పొడిచి హత్య చేశాడు. తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్, ఎస్ డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.


# నాన్‌బెయిలబుల్ ప్రచారాన్ని ఖండించిన కొండా సురేఖ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

నాకు కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేయలేదు ఫిబ్రవరి 5న విచారణకు హాజరుకావాలని కోర్టు చెప్పింది నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది-కొండా సురేఖ.


# మంత్రులు, త్రిసభ్య కమిటీ సభ్యులతో సీఎం చంద్రబాబు భేటీ.




**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

జిల్లాల అధ్యక్షులు, పార్లమెంట్ కమిటీల నియామకంపై చర్చ 32 మంది సభ్యులుగా ఉన్న పార్లమెంట్ కమిటీలను 40 మందికి పెంచాలని సీఎం చంద్రబాబు నిర్ణయం. మహిళలతో పాటు నియోజకవర్గాల్లో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు కల్పించేలా కమిటీలు ఉండాలి. సోషల్ ఇంజినీరింగ్ కు ప్రాధాన్యమిచ్చేలా జిల్లా కమిటీలు ఉండాలి.. ఈ నెల 16న త్రిసభ్య కమిటీతో మరోసారి భేటీ కావాలని సీఎం చంద్రబాబు నిర్ణయం.

# భారత్‌లోనే ఆదాయ అసమానతలు ఎక్కువ




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : భారతదేశంలో ఆదాయ అసమానతలు ప్రపంచ దేశాల్లోకెల్లా అత్యధికంగా వున్నాయి. కేవలం 10శాతం మంది దేశ ఆదాయంలో 58శాతాన్ని సముపార్జిస్తున్నారు. అదే సమయంలో కిందనున్న 50శాతం మంది కేవలం 15శాతం ఆదాయాన్నే సంపాదించుకోగలుగుతున్నారు. ఆర్థికవేత్తలు లూకాస్ చాన్సెల్, రికార్డో గోమెజ్-కారెరా, రొవాడియా మోషరీఫ్, థామస్ పికెటిలు రూపొందించిన, తాజాగా విడుదలైన ప్రపంచ అసమానతల నివేదిక 2026 ఈ విషయాలను తేటతెల్లం చేసింది.

సంపదలో అసమానతలు.

భారతదేశం సంపదలో అసమానతలు మరింత ఎక్కువగా వున్నాయని నివేదిక స్పష్టం చేసింది.. సంపన్నులైన కేవలం 10శాతం మందికి దేశంలోని మొత్తం సంపదలో దాదాపు 65శాతంపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఒక శాతం మంది కుబేరుల వద్ద దాదాపు 40శాతం సంపద పోగుపడి వుంది. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ బుధవారం ఈ నివేదికను విడుదల చేసింది. సంపన్నుల వద్దే సంపద పోగుపడుతూ వుంటే నిరుపేదలు మరింతగా దారిద్ర్యంలో కునారిల్లుతున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిస్థితులను మార్చాలంటే ప్రభుత్వాలు విధానపరమైన మార్పులు తీసుకురావాలని పేర్కొంది. విద్య, సార్వజనీన ఆరోగ్య సంరక్షణ, నగదు బదిలీలు, పెన్షన్లు వంటి పున:పంపిణీ కార్యక్రమాల్లో ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలని సూచించింది. ప్రగతిశీల పన్నుల విధానం, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరింది. 2022లో విడుదలైన అప్పటి ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం టాప్ 10శాతం మంది వ్యక్తుల దగ్గర 57శాతం మేరా జాతీయ ఆదాయం వుంది. అదేసమయంలో కింది స్థాయిలో 50శాతం మంది వాటా 2021లో కేవలం 13శాతంగా వుంది.

సగటు వార్షిక ఆదాయం దాదాపుగా 6200 యూరోలుగా వుంటే, సగటు సంపద 28వేల యూరోలుగా వుంది. మహిళా కార్మికుల ప్రాతినిధ్యం చాలా తక్కువగా అంటే 15.7శాతంగా వుంది. గత దశాబ్ద కాలంలో ఎలాంటిపురోగతి లేదు. మొత్తమ్మీద, ఆదాయాలు, సంపద, లింగ వైవిధ్యత వంటి పలు అంశాల్లో భారతదేశంలో అసమానతలు చాలా లోతుగా పాతుకుపోయాయని, వీటివల్ల ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న వ్యవస్థాగతమైన విభేదాలను ఆ నివేదిక ప్రముఖంగా పేర్కొంది. ఆర్థికవేత్తలు జయతి ఘోష్, జోసెఫ్ స్టిగ్లిట్జ్‌లు ఈ నివేదికకు ముందు మాట రాశారు.

అంతర్జాతీయంగా సంపద చారిత్రక ఎత్తులకు చేరుకుంది. కానీ అత్యంత అసమానమైన రీతిలో పంపిణీ అవుతోంది. అగ్ర స్థానంలో వున్న 0.001శాతం మంది అంటే 60వేల కన్నా తక్కువమంది కోటీశ్వరులు కింది స్థాయిలోని మానవాళి వద్ద మొత్తంగా గల సంపద కన్నా మూడు రెట్లు ఎక్కువ సంపదను కలిగి వున్నారు. వారి వాటా నిలకడగా పెరుగుతూ 1995లో దాదాపు 4శాతం నుండి ఈనాడు 6శాతానికి పైగా చేరుకుంది. పైగా అంతర్జాతీయ స్థాయిలో అసమానతలు పెచ్చరిల్లడం, బహుళపక్షవాదం బలహీనపడడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ ధోరణి చోటు చేసుకుందని నివేదిక పేర్కొంది.

మహిళల వాటా కేవలం 25 శాతమే..

1980ల్లో అంతర్జాతీయంగా మధ్య తరగతి ఆదాయ గ్రూపుల్లో భారత్ సాపేక్షంగా పెద్ద వాటా కలిగి వుంది. కానీ 2025 వచ్చేసరికి, దాదాపు భారత్‌లోని జనాభా అంతా ఆదాయ పంపిణీలో కింది స్థాయిలోని 50శాతంలో వున్నారు. అదే సమయంలో చైనా ఎగువ మధ్య తరగతి వర్గాల్లోకి చేరింది.

ఇక లింగ సమానతకు వచ్చినట్లైతే, భారతదేశంలో మహిళా కార్మికుల ప్రాతినిధ్యం అత్యంత తక్కువగా 15.7శాతం దగ్గరే నిలిచిపోయింది. గత పదేళ్ళలో ఎలాంటి మెరుగుదల లేదు. ఇక అంతర్జాతీయంగా చూసినట్లైతే, గంటకు పురుషుడు సంపాదించే దానిలో 61శాతాన్నే మహిళలు సంపాదిస్తున్నారు. అన్‌పెయిడ్ లేబర్‌ను కూడా చేర్చినట్లైతే ఇది 32శాతానికి పడిపోతుంది. అంతర్జాతీయంగా మొత్తం కార్మిక ఆదాయంలో మహిళల వాటా కేవలం 25శాతంగానే వుంది. 1990 నుండి దీంట్లో ఎలాంటి మార్పు లేకుండా పోయింది.

# శ్రీశైలం అభివృద్ధికి టీటీడీ పూర్తి సహకారం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుమల తిరుపతి నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

శ్రీశైలం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు హామీ ఇచ్చారు. హైదరాబాదులో టీవీ5 ప్రధాన కార్యాలయంలో గురువారం శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ దేవస్థానం తరహాలో శ్రీశైలం దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు సంపూర్ణ సహకారం అందించాలని బోర్డు పాలకమండలి బీఆర్ నాయుడును కోరారు. టీటీడీ ఆధ్వర్యంలో శ్రీశైలంలో అన్ని హంగులతో కాటేజులు నిర్మాణం చేపట్టాలని, శ్రీశైలం దేవస్థాన ప్రాంత అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని వారు కోరారు శ్రీశైలం దేవస్థానాన్ని సందర్శించి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని, త్వరలో శ్రీశైలం వస్తానని బీఆర్ నాయుడు తెలిపారని శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, మహానాడు మీడియా అధినేత, బోర్డు సభ్యులు బోడేపూడి వెంకటసుబ్బారావు మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో పాలకమండలి సభ్యులు ఏవి రమణ,ఆలా అనిల్ కుమార్, శంకరశెట్టి పిచ్చయ్య, మురళీధర్, కోడె క్రాంతి వర్ధిని, శ్రీదేవితోపాటు ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.11.22 కోట్లు మంజూరు

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

**ఎన్.టి ఆర్ జిల్లా, నివాస్ న్యూస్ డిసెంబర్ 11**

మైలవరం నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ రహదారుల అభివృద్ధికి రూ.11.22 కోట్లు మంజూరు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరులో రూ.45 లక్షల అంచనా వ్యయంతో డి.ఎం.ఎఫ్ నిధులతో నిర్మించనున్న షాదీఖానా భవన నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందన్నారు. పేదలకు సంక్షేమ పథకాల అమల్లో కూడా రాజీ పడటం లేదన్నారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతున్నట్లు పేర్కొన్నారు.

మైలవరం నుంచి చంద్రాల వరకు రహదారిని ఇప్పటికే రూ.6 కోట్లతో అభివృద్ధికి చేస్తుండగా, మన నియోజకవర్గం దాటే వరకూ రహదారి పూర్తిగా అభివృద్ధి చేసేందుకు మరో రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే దీనికి కూడా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

అలాగే తాజాగా మంజూరైన రూ.11.22 కోట్ల పంచాయతీ రాజ్ నిధులతో నియోజకవర్గంలోని గ్రామాల్లో 20.149 కిలోమీటర్ల పొడవునా 6 రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు.



రెడ్డిగూడెం మండలంలోని విజయవాడ-విస్సన్నపేట రోడ్డు నుంచి అన్నేరావుపేట వరకు రోడ్డు అభివృద్ధికి రూ.3.30 కోట్లు, ఎం.ఎన్.కె రోడ్డు నుంచి మాధవరం వయా కూనపరాజుపర్వ వరకు రోడ్డు అభివృద్ధికి రూ.2.64 కోట్లు, విజయవాడ-విసన్నపేట రోడ్డు నుంచి నరుకుళ్లపాడు వరకు రూ.2.20 కోట్లు, మైలవరంలోని ఎంపీపీ కార్యాలయం నుంచి రోడ్డు అభివృద్ధికి రూ.54 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో రోడ్డు అభివృద్ధికి రూ.89 లక్షలు, జి.కొండూరు మండలంలోని కవులూరు-శాంతినగర్ రోడ్డు అభివృద్ధికి రూ.1.65 కోట్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు ముస్లిం సోదరులు ఘనస్వాగతం పలికారు. చిరకాల వాంఛ అయిన షాదీఖానా నిర్మాణానికి నిధులు కేటాయించడంతో ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ గడువు పెంపు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు గడువును ఎన్నికల కమిషన్ గురువారం పొడిగించింది. కొత్త గడువు ప్రకారం తమిళనాడుకు ఓటర్ల జాబితా ముసాయిదాను డిసెంబరు 19న ప్రచురించాల్సి వుంది. అలాగే అండమాన్ నికొబార్ దీవులకు, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లకు డిసెంబరు 23న, ఉత్తరప్రదేశ్‌కు డిసెంబరు 31న ప్రచురించాల్సి వుందని సవరించిన షెడ్యూల్ పేర్కొంది. కాగా పశ్చిమ బెంగాల్ విషయంలో ఎలాంటి మార్పు చేయలేదు. దీంతో తమిళనాడు, గుజరాత్‌లకు ఎన్యూమరేషన్ ఫారం అందచేయాల్సిన తుది తేదీ డిసెంబరు 14గా వుంది. అండమాన్, నికొబార్ దీవులు, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లకు డిసెంబరు 18 కాగా, ఉత్తరప్రదేశ్‌కు డిసెంబరు 26గా వుంది. గతంలో కేరళ షెడ్యూల్‌ను సవరించామని, ఎన్యూమరేషన్ ఫారాలను అందచేసే తేదీ డిసెంబరు 18 కాగా, ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ డిసెంబరు 23గా వుందని ఇసి పేర్కొంది. గోవా, గుజరాత్, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేసేందుకు చివరి తేదీ గురువారంతో ముగిసింది. డిసెంబరు 23నిక్కడ ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించాల్సి వుంది. ఈ ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు గడువు గురువారం(11వతేదీ) తోనే ముగిసింది. డిసెంబరు 16న ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించాల్సి వుంది.

# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 19 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శుక్రవారం.12 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4









